అథ తృతీయోeôధ్యాయః

కార్తికేయుని లీలలు

నారద ఉవాచ |

దేవ దేవ ప్రజానాథ బ్రహ్మన్ సృష్టికర ప్రభో | తతః కిమభవత్తాత తద్వదాeôద్య కృపాం కురు || 1

నారదుడిట్లు పలికెను-

ఓ దేవదేవా! ప్రజాపతీ! బ్రహ్మా! సృష్టిని చేయు ప్రభూ! తరువాత ఏమాయెను? దయయుంచి అచటి విశేషములను ఇపుడు చెప్పుము (1).

బ్రహ్మోవాచ|

తస్మిన్నవసరే తాత విశ్వామిత్రః ప్రతాపవాన్ | ప్రేరితో విధినా తత్రా గచ్ఛత్రీ్పతో యదృచ్ఛయా || 2

సదృష్ట్వాeôలౌకిక ధామ తత్సుతస్య సుతేజసః| అభవత్పూరితత్పూర్ణకామస్తు సుప్రసన్నో ననామ చ|| 3

అకరోత్సునుతిం తస్య సుప్రసన్నేన చేతసా| విధిప్రేరితవాగ్భిశ్చ విశ్వామిత్రః ప్రభావవిత్||4

బ్రహ్మ ఇట్లు పలికెను -

కుమార ! ఆ సమయములో ప్రతాపశాలియగు విశ్వామిత్రుడువిధిచోదితుడై అనుకోకుండగా అచటకు ఆనందముతో విచ్చేసెను (2). తేజశ్శాలియగు శివపుత్రుని అలౌకిక ప్రకాశమును గాంచి ఆయన ఆనందముతో నిండిన హృదయము గలవాడై ప్రసన్న చిత్తముతో నమస్కరించెను (3). ఆ బాలుని ప్రభావము నెరింగిన విశ్వామిత్రుడు ప్రసన్నమగు మనస్సు గలవాడై విధిచోదితములగు వాక్కులతో ఆ బాలకుని స్తుతించెను (4).

తతస్సోఽంభూ త్సుతస్తత్ర సుప్రసన్నో మహాతికృత్|
సుప్రహస్యాద్భుతమహో విశ్వామిత్ర మువాచ హ|| 5

అపుడా బాలకుడు అచట మిక్కిలి ప్రసన్నుడై అనేక లీలలను ప్రదర్శించెను. ఏమి అశ్చర్యము! అద్భుతము. ఆ శివసుతుడు బిగ్గరగా నవ్వి విశ్వమిత్రునితో నిట్లనెను (5).

శివసుత ఉవాచ |

శివేచ్ఛయా మహాజ్ఞానిన్నకస్మాత్త్వ మిహాగతః| సంస్కారం కురు మే తాత యథావద్వేద సమ్మితమ్|| 6

అద్యారభ్య పురోదాస్త్వం భవ మే ప్రీతమావహాన్| భవిష్యసి సదా పూజ్యస్సర్వేషాం నాత్ర సంశయః || 7

శివసుతుడు ఇట్లు పలికెను -

ఓ మహాజ్ఞానీ! నీవు శివుని ఇచ్ఛచే ఇచటకు అకస్మాత్తుగా విచ్చేసితివి. తండ్రీ! నాకు వేదవిహితమగు సంస్కారమును యథావిధిగా చేయుము (6) ఈ నాటి నుండియూ నీవు నాకు పురోహితుడవై ఆనందమును కలిగించుము. నీవు అందరికీ పూజ్యుడవు కాగలవు. ఈ విషయములో సందేహము లేదు (7).

బ్రహ్మోవాచ |

ఇత్యాకర్ణ్య వచస్తస్య సుప్రసన్నో హి గాధిజః | తమువాచానుదాత్తేన సర్వేణ చ సువిస్మితః || 8

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆ బాలకుని మాటలను విని మిక్కిలి అశ్చర్యమును, ప్రసన్నతను పొందిన గాధికుమారుడగు విశ్వామిత్రుడు మెల్లగా ఆ బాలకునితో నిట్లనెను (8).

విశ్వామిత్ర ఉవాచ |

శృణు తాత నవిప్రోఽహం గాధి క్షత్రియబాలికః| విశ్వామిత్రేతి విఖ్యాతః క్షత్రియో విప్రసేవకః || 9

ఇతి స్వచరితం ఖ్యాతం మాయ తే వర బాలకః | కస్త్వం స్వచరితం విస్మితాయాఖిలం హిమే || 10

విశ్వామిత్రుడిట్లు పలికెను -

కుమారా ! వినుము. నేను విప్రుడని కాను క్షత్రియుని కుమారుడను. నేను విశ్వామిత్రుడని ప్రసిద్ధిగాంచిన క్షత్రియుడను. విప్రులను సేవించువాడను (9) . ఓ శ్రేష్ఠ బాలకా!నేను నీకు నా చరిత్ర నంతనూ చెప్పియుంటిని. నీవెవరివి?నాకాశ్చర్యము కలుగుచున్నది. నాకు నీ చరిత్రను పూర్తిగా చెప్పుము (10).

బ్రహ్మావాచ|

ఇత్యాకర్ణ్య వచస్తస్య తత్స్వ వృత్తం జగద హ | తతశ్చోవాచ సుప్రీత్యా గధిజం తం మహోతికృత్|| 11

బ్రహ్మ ఇట్లు పలికెను -

అతని ఈ మాటను విని ఆ బాలుడు తన వృత్తాంతమును చెప్పెను. తరువాత గొప్పలీలలను ప్రదర్శించు ఆ బాలకుడు గాధి కుమారుడగు విశ్వామిత్రుని ఉద్దేశించి ప్రేమతో నిట్లు పలికెను (11).

శివసుత ఉవాచ -

విశ్వామిత్ర వరాన్మే త్వం బ్రహ్మర్షిర్నాత్ర సంశయః | వసిష్ఠాద్యాశ్చ నీత్యం త్వాం ప్రశంసిష్యన్తి చాదరాత్|| 12

అతస్త్వమాజ్ఞయా మే హి సంస్కారం కర్తు మర్హసి| ఇదం సర్వం సుగోప్యం తే కథనీయం న కుత్రచిత్ || 13

శివకుమారుడిట్లు పలికెను-

విశ్వామిత్రా! నీవు నా వరముచే బ్రహ్మర్షివైనావు. సంశయించకుము. వసిష్ఠాది మునులు నిన్ను నిత్యము ఆదరముతో కొనియాడ గలరు (12). కావున, నీవు నా ఆజ్ఞచే సంస్కారమును చేయవలెను. ఈ విషయమునంతయునూ నీవు పరమరహస్యముగా నుంచుము. ఎచ్చటనైననూ చెప్పవద్దు (13).

బ్రహ్మోవాచ|

తతోeôకార్షీత్స సంస్కారం తస్య ప్రీత్యాeôఖిలం యథా | శివబాలస్య దేవర్షే వేదోక్తవిధినా పరమ్ || 14

శివబాలోeôపి సుప్రీత దివ్య జ్ఞానమదాత్పరమ్| విశ్వామిత్రాయ మునయే మహోతికారకః ప్రభుః|| 15

పురోహితం చకారసౌ విశ్వామిత్రం శుచేస్సుతః | తదారభ్య ద్విజవరో నానాలీలా విశారదః || 16

ఇత్థం లీలా కృతా తేన కథితా సా మయా మునే| తల్లీ లామపరాం తాత శృణు ప్రీత్యా వదామ్యహమ్|| 17

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ దేవర్షీ ! అపుడాయన ఆనందముతో ఆ శివసుతునకు వేదోక్త విధానముతో సంస్కారను చేసెను (14).

గొప్పలీలలను ప్రదర్శించే ప్రభువగు ఆ శివసుతుడు ఆనందించి విశ్వామిత్ర మహార్షికి శ్రేష్టమగు దివ్యజ్ఞానము నిచ్చెను(15). ద్విజశ్రేష్ఠుడు, నానా లీలా పండితుడు అగు ఆ అగ్ని పుత్రుడు ఆ నాటి నుండియూ విశ్వామీత్రుని పురోహితునిగా చేసుకొనేను (16).

ఓ మహర్షీ! ఆయన ప్రదర్శించిన ఈ లీలలను నీకు చెప్పితిని. కుమారా! ఆ బాలకుని మరియొక లీలలను చెప్పెదను. ప్రీతితో వినుము(17).

తతస్తం పావకో గత్వా దృష్ట్వాలింగ్య చుచుంబ చ | పుత్రేతి చోక్త్వా తసై#ొ్మ స శస్త్రం శక్తిం దదౌ చ సః || 18

గుహస్తాం శక్తిమాదయ తచ్ఛృంగం చారురోహ హ| తం జఘాన తయా శక్త్యా శృంగో భువి పాపత సః || 19

దశ పద్మమితా వీరా రాక్షసాః పూర్వమాగతాః | తద్వాధార్థం ద్రుతం నష్టా బభూవుస్తత్రప్రహారతః || 20

హాహాకారో మహానాసీచ్చకంపే సాచలా మహీ| త్రైలోక్యం చ సురేశాన స్సదేవ స్తత్ర చాగమత్ ||21

తరువాత ఆగ్ని అచటకు వెళ్లి ఆ బాలుని చూచి 'పుత్రా!' అనీ ఆలింగనము చేసుకొని ముద్దిడి శక్తి అనే ఆయుధమును అతనికి ఇచ్చేను (18). గుహుడు ఆ శక్తిని చేత బట్టి పర్వత శిఖరము నెక్కి ఆ శక్తితో కొట్టగా ఆ శిఖరము నేలగూలెను (19). పదికోట్ల వీరులగు రాక్షసులు ముందుగా అతనిని సంహరించిటకై వచ్చిరి. ఆ బాలకుడు శక్తితో కొట్టగా వారు వెంటనే నశించిరి (20). గొప్ప హాహాకారము చెలరేగెను. పర్వతములతో సహా భూమి కంపించెను. ముల్లోకములు వణికిపోయెను. అప్పుడు ఇంద్రుడు దేవతలతో గూడి అచటకు వచ్చెను (21).

దక్షిణ   తస్య పార్శ్వే చ వజ్రేణ స జఘాన చ | శాఖనామా తతో జాతః పుమాంశ్చైకో మహాబలః || 22

పునశ్శక్రో జఘూనాశు వామపార్శ్వే హీ తం తదా| వజ్రేణాన్యః పుమాన్ జాతో విశాఖాఖ్యోeôపరో బలీ|| 23

తతస్తద్ధృదయం శక్రో జఘాన పవినా తదా| పరో భూన్నైగ మోపాఖ్యః పుమాంస్తద్వన్మహాబలః || 24

తదా స్కందాది చత్వారో మహావీరా మహాబలాః | ఇంద్రం హంతుం ద్రుతం జగ్మస్సోeô యం తచ్చరణం య¸° || 25

అతడా బాలునికి కుడి పార్శ్వమునందు వజ్రముతో కొట్టెను. అచట నుండి మహాబలశాలియగు శాఖుడనే పురుషుడొకడు పుట్టెను (22). అపుడు మరల ఇంద్రుడు ఆ బాలుని ఎడమ పార్శ్వమునందు వజ్రముతో కోట్టెను. అపుడు విశాఖుడను పేరు గల మరియొక

బలశాలియగు పురుషుడు పుట్టెను (23). అపుడు ఇంద్రుడు వజ్రముతో ఆ బాలుని హృదయముపై కొట్టగా, అదే తీరున మహా బలశాలి నైగముడను పేరు గలవాడు అగు మరియొక పురుషుడు జన్మించెను (24).

అపుడు మహావీరులు, మహాబలులు అగు ఆ స్కందాది నల్గురు పురషులు వెంటనే ఇంద్రుని సంహరించుటకు ఉద్యమించగా, ఇంద్రుడు వారిని శరణు పొందెను (25).

శక్రస్స సామపగణో భయం ప్రాప్య గృహం తతః| య ̧ ͦ స్వలోకం చకితో న భేదం జ్ఞాతవాన్మునే || 26

స బాలకస్తు తత్రైవ తస్థావానందసంయుతః |
పూర్వవన్నిర్భయస్తాత నానాలీలకరః ప్రభుః || 27

తస్మిన్నవసరే తత్ర కృత్తికాశాఖ్యాశ్చ షట్ స్త్రియః | స్నాతుం సమాగతా బాలం దదృశు స్తం మహా ప్రభుమ్ || 28

గ్రహీతుం తం మనశ్చక్రుస్సర్వాస్తాః కృత్తికాస్త్రియః | వాదో బభూవ తాసాం తద్గ్రహణ చ్చా పరో మునే || 29

ఓ మహర్షీ ! ఇంద్రునకు ఆ నల్గురిలో గల భేదము తెలియలేదు. అతడు భయపడి దేవతాగణములతో గూడి అశ్చర్యముతో తన లోకములోని స్వగృహమునకు వెళ్లెను (26). కుమారా! అనేక లీలలను ప్రదర్శించే సమర్థుడగు ఆ బాలకుడు పూర్వమువలెనే

నిర్భయుడై ఆనందముతో అచటనే నిలబడి యుండెను (27). ఆ సమయములో అచటకు కృత్తికలనే ఆర్గురు స్త్రీలు స్నానము కొరకై వచ్చి కాంతులను వెదజల్లే ఆ బాలకుని గాంచిరి (28). కృత్తికలనే ఆ స్త్రీలు అందరు ఆ బాలుని తీసుకొనగోరిరి. ఓ మునీ! ఆ బాలుని ఎవరు తీసుకొనవలెననే విషయములో వారి మధ్య వాదము చెలరేగెను (29).

తద్వాదశమనార్థం స షణ్ముఖాని చకార హ | పపౌ దుగ్ధం చ సర్వాసాం తుష్టాస్తా అభవన్మునే || 30

తన్మనో గతిమాజ్ఞాయ సర్వాస్తాః కృత్తికాస్తదా | తమాదాయ యయుర్లోకం స్వకీయం ముదితా మునే || 31

ఓ మునీ! వారి వాదమును తొలగించుటకై ఆ బాలుడు ఆరు ముఖములను పొంది వారందరి స్తన్యమును త్రాగగా వారు ఆనందించిరి (30). ఆ బాలుని మనస్సులోని ఆలోచనను ఎరింగి ఆ కృత్తిలందరు అపుడా బాలకుని తీసుకొని ఆనందముతో తమ లోకమునకు వెళ్లిరి (31).

తం బాలకం కుమారాఖ్యం స్తనం దత్త్వా స్తనార్థినే | వర్ధయామాసురీశస్య సుతం సూర్యాధికప్రభమ్ || 32

న చక్రుర్బాలకం యశ్చ లోచనానా మగోచరమ్ | ప్రాణ భ్యోఽపి ప్రేమపాత్రం యః పోష్టా తస్య పుత్రక || 33

యాని యాని చ వస్త్రాణి త్రైలోక్య దుర్లభాని చ | దదుస్తస్మై చ తాః ప్రేష్ణా భూషణాని వరాణివై || 34

దినే దినే తాః పుపుషుర్బాలకం తం మహా ప్రభుమ్ | ప్రశంసితాని స్వాదూని భోజయిత్వా విశేషతః || 35

బాలకుడు, కుమారుడను పేరు గలవాడు, సూర్యుని కంటె అధిక తేజశ్శాలి యగు ఆ శివపుత్రుని వారు పాలు కావలసినపుడు స్తన్యము నిచ్చి పెంచిరి (32). ఓ కుమారా! వారు తమ కళ్ల ఎదుట నుండి ఆ బాలకుడు క్షణమైననూ మరుగు కాని విధముగా పెంచిరి. ఆ బాలుని ఎవరు పెంచితే వారికి అతడు ప్రాణములకంటె అధిక ప్రేమాస్పదుడయ్యెను (33). వారు ఆ బాలకునకు ముల్లోకములలో దుర్లభమగు వస్త్రములను, శ్రేష్ఠములగు ఆభరణములను ప్రేమతో నిచ్చిరి (34). మహా ప్రభుడగు ఆ బాలకునకు వారు ప్రశంసార్హములు, రుచ్యములు అగు పదార్థములను శ్రద్ధతో భుజింపజేసి దిన దిన ప్రవర్ధమానుడగునట్లు పోషించిరి (35).

అథైకస్మిన్ దినే తాత స బాలః కృత్తికాత్మజః | గత్వా దేవసభాం దివ్యాం సుచరిత్రం చకార హ || 36

స్వమహో దర్శయామాస దేవేభ్యో హి మహాద్భుతమ్ | సవిష్ణుభ్యోఽఖిలేభ్యశ్చ మహోతికర బాలకః || 37

తం దృష్ట్వా సకలాస్తేవై సాచ్యుతాస్సర్షయస్సురాః | విస్మయం ప్రాపురత్యంతం పప్రచ్ఛుస్తం చ బాలకమ్ || 38

కో భవానితి తచ్ఛ్రుత్వా న కించిత్స జగదా హ | స్వాలయం జగామాశు గుప్తస్తస్థౌ పూర్వవత్ || 39

ఇతి శ్రీ శివ మహాపురాణ రుద్రసంహితాయాం కుమార ఖండే కార్తికేయలీలా వర్ణనం నామ తృతీయోఽధ్యాయః (3).

కుమారా! తరువాత ఒకనాడు కృత్తికా పుత్రుడగు ఆ బాలుడు దేవసభకు వెళ్లి చక్కని వృత్తాంతమును ఘటిల్ల జేసెను (36). గొప్పలీలలను ప్రదర్శించే ఆ బాలకుడు విష్ణువుతో కూడియున్న దేవలందరికీ తన మహిమను చూపెను (37). అచ్యుతునితో మరియు ఋషులతో గూడియున్న దేవతలు గొప్ప ఆశ్చర్యమును పొంది ఆ బాలకుని ప్రశ్నించిరి (38). నీవెవరివి? అని వారు ప్రశ్నించగా ఆతడేమియూ పలుకకుండగా వెంటనే తన నివాసమునకు వెళ్లి పూర్వమువలెనే రహస్యముగా నుండెను (39).

శ్రీ శివమహాపురాణములోని రుద్ర సంహితయందు కుమార ఖండలో కార్తికేయుని లీలలు అనే మూడవ అధ్యాయము ముగిసినది (3).